GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 30 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


- నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు పై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతులమీదుగా నీటి విడుదల
- 18 ఏళ్ల తర్వాత జూలైలోనే సాగునీటి విడుదల చరిత్రలో మైలురాయి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




# ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

**మిర్యాలగూడ ,జూలై 29 (క్రైమ్ మిర్రర్):**

తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో కీలకమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి మంగళవారం క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం. 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల జరగడం గర్వకారణం” అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని తెలిపారు.జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలకు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38

2లో



# పామ్ ఆయిల్ వంటలు సాగు చేస్తూ ఆర్థికంగా బలపడాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా (క్రైమ్ మిర్రర్):**

పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ లు రైతులకు సూచించారు.మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా

మిగతా 2లో

# సైబర్ నేరగాళ్లు అరెస్ట్

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, పెట్టుబడి మోసాల్లో వేర్వేరు కేసుల్లో లక్షల్లో దోచుకున్న ఆరుగురు సైబర్ నిందితులను అరెస్ట్ చేశారు. వీరందరిపై దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పలు కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. చెందిన ఓ మహిళను పోలీస్, సీబీఐ ఆఫీసర్ల పేరుతో డిజిటల్ అరెస్ట్ చేసి.. రూ.40,50,000 దోచుకున్న కేసులో కర్ణాటకకు చెందిన సౌరవ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి ..అతని నుంచి సెల్‌ఫోన్లు, డెబిట్ కార్డులు, చెక్‌బుక్స్, విజిటింగ్ కార్డ్స్, స్టాంప్స్ స్వాధీనం చేసుకున్నారు. సౌరవ్‌పై తెలంగాణలో రెండు కేసులు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, ఢిల్లీలో ఒకటి, ఉత్తరాఖండ్‌లో ఒక కేసు నమోదయి ఉన్నాయి.

# ప్రాజెక్టులను ఆధునికీకరిస్తాం





లక్షల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. తెలంగాణలో 6.5 లక్షల ఎకరాలకు సాగునీరు, ఇందులో నల్గొండ జిల్లాలో 1.5 లక్షలు, సూర్యాపేటలో 2.3 లక్షలు, ఖమ్మంలో 2.5 లక్షల ఎకరాలు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో ఉన్నాయని వివరించారు.ప్రాజెక్టులను ఆధునికీకరించి పూడిక తొలగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గత రెండు పంట కాలాల్లో రాష్ట్రవ్యాప్తంగా 2.81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, ఇందులో నాగార్జునసాగర్ పాత్ర కీలకమని వివరించారు.జలవిద్యుత్ ఉత్పత్తిలోనూ పురోగతి గత నాలుగు రోజులుగా 30,000 క్యూసెక్కుల నీటితో 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్టు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తిన అనంతరం అధికారులు మొత్తం 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల అనంతరం మంత్రులు, అధికారులు కలిసి ఎడమ కాలువను సందర్శించి కృష్ణా జలాలకు పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహన్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.





# పామ్ ఆయిల్ వంటలు సాగు చేస్తూ ఆర్థికంగా బలపడాలి

ఆయిల్ ఫామ్ ప్లాటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు శాసనసభ పార్టీ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు.పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు.మన వికారాబాద్ జిల్లాలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని, ఆయిల్ ఫాం పంటకు అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. వరి పంటకు అవసరమైన ఒక్క ఎకరం నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫాం తోటలను సాగు చేయవచ్చని, నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు 50 వేల 918 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని ఆయన తెలిపారు.ఆయిల్ ఫాం మొక్కలను ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని ఆయన అన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు చిర్రకుంట గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ

**మందమర్రి టౌన్ జులై 29 క్రైమ్ మిర్రర్:** పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను పట్టించుకోలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులకే ప్రభుత్వం లబ్ది పొందే విధంగా చూశారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు విడతల వారీగా నెరవేరుస్తూ ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. దీనిలో భాగంగానే కొత్తరేషన్ కార్డులను మంత్రి వివేక్ వెంకట స్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ ఆదేశాల మేరకు చిర్రకుంట గ్రామంలో 60 రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేసామని మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఉంటూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు, కొప్పుల రాములు, అత్తిపోశయ్య, దుర్గం సుధాకర్, కామెర బాలయ్య, మెండే మహేందర్, ఉప్పులపు భూమయ్య, పంచాయతి కార్యదర్శి రమేష్, స్థానిక డీలర్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పర్యటన



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నేడు(బుధవారం) మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేస్తారని, ఎర్ర పహాడ్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించు ఆరోగ్య ఉప కేంద్రం శంకుస్థాపన చేసిన అనంతరం దిర్శనపల్లి లో ఉపాధి హామీ నిధులతో నిర్మించు నూతన అంగన్వాడి భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొనే అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో 'చిన్నారి మృతి'

అంబటిపల్లిలో తీవ్ర విషాదం మూడేళ్ల చిన్నారి మృత్యువాత
గమనించని డ్రైవర్ ముందుకు వెళ్లడంతో ఘటన

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పాఠశాల బస్సు కింద పడి మూడేళ్ళ చిన్నారి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే అంబట్ పల్లి గ్రామానికి చెందిన సింగనేని మల్లేష్ , భాగ్యలకు ఇద్దరు సంతానం మంగళవారం ఉదయం కుమారుని స్కూల్ బస్సు ఎక్కించే క్రమంలో ప్రమాదవశాస్తు వారి పాప స్కూల్ బస్సు టైర్ కిందపడి మృత్యువాత చెందింది, పాప టైర్ కింద ఉన్నది గమనించని బస్సు డ్రైవర్ ముందుకు వెళ్లడంతో పాప అక్కడికక్కడే మృతి చెందింది. సూరారం గ్రామంలోని ఒక ప్రయివేట్ పాఠశాల చెందిన బస్సుగా స్థానికులు గుర్తించారు. పాప మృతితో గ్రామంలో విషాదఛాయలు అలమకున్నాయి. పసితనంలోనే మృత్తి ఒడిలోకి చేరిన పాప మృతదేహాన్ని చూస్తూ గ్రామస్తులంతా కన్నీరు మున్నీరు అయ్యారు.




**రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చిన్నారి బలి**

పుట్టగొడుగుల వెళుతున్న ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి. సరైన అనుమతులు లేకున్నా సంబంధిత అధికారుల కళ్ళు కప్పుతూ పాఠశాల నిర్వహణ యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో అనుమవుకులైన ఉపాధ్యాయులు లేకుండానే విద్యాబోధన చేస్తూ, అనుభవజ్ఞులైన డ్రైవర్లు లేకుండానే స్కూల్ బస్సులు నడుపుతూ అక్రమార్జనే ధ్యేయంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ జరుగుతుంది. అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అంధకారంలో ఉండడంతో ప్రైవేట్ మాఫియా రెచ్చిపోతుంది. అనుభవజ్ఞులైన హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లను బస్సు డ్రైవర్ గా నియమించాలి. కానీ వేతనాలకు భయపడి స్కూల్ యాజమాన్యం బ్యాడ్జి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లను నియమించి చిన్నారుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్ నెలవారి వేతనం 18 వేల నుంచి 20,000 ఉండగా బ్యాడ్జి లైసెన్స్ కలిగిన వారికి 10 నుంచి 12000 వేతనం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. సంబంధిత రవాణా శాఖ అధికారుల తనిఖీలు లేక ప్రైవేట్ పాఠశాల ఆగడలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. చిన్నారి మృతి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగస్టు 1న కామ్రేడ్ కృష్ణమూర్తి వర్ధంతి

భూభారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా చర్చా వేదిక ను జయప్రదం చేయండి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**భువనగిరి, జూలై 29(క్రైమ్ మిర్రర్):** భూంచన్ దొర నీకాళ్ళు మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను, జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను, ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో "భూభారతి – భూ సమస్యలను పరిష్కరిస్తుందా "లిఅనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చర్చా వేదిక " లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆనాడు కృష్ణమూర్తి భూమిలేని పేదలందరికీ భూమి దక్కాలని పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడి భూమి పంచినాడని అన్నారు. నేడు పాలకులు చట్టాల్లో అనేక మార్పులు



తెచ్చి మళ్ళీ భూస్వాములకు వివిధ రకాలుగా వందల ఎకరాల భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు. నేటికి నూటికి 50% పైగా పేదలకు సెంటు భూమి లేని వారు అన్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఉండడానికి ఇల్లు లేదు, దున్నుకొని జీవించడానికి సాగు భూమి లేదు, చనిపోతే బొంద పెట్టడానికి కూడా ఆరడుగుల స్థలముకు నోచుకోని నిరుబాగ్య నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వీరందరికీ ప్రభుత్వాలు మిగులు భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఈ చర్చా వేదిక సందర్భంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల పట్టాల ఇవ్వాలని, జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చర్చిస్తామని ఈ చర్చావే ప్రజాసంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , కవులు, కళాకారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా యాదగిరి, నర్సింహ కోరారు.

# అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నల్లమందు పట్టివేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాండురంగానగర్‌లో నిషేధిక నల్లమందు సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌కు చెందిన దినేష్ అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్‌లో ఉంటున్నాడు. అతడి వద్ద 750 గ్రాముల నల్లమందును పట్టుకున్నారు. దీని విలువ 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక బైక్, సెల్‌ఫోన్, 750 గ్రాముల నల్ల మందుతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకోని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్కూల్ బస్సు ప్రమాదంపై స్పందించిన ఏబీవీపీ

బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్






**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాదంపై మహాదేవ్ పూర్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నగర కార్యదర్శి పేట సాయి స్పందించారు.. ముఖ్యంగా, పరిమితికి మించి విద్యార్థులను బస్సులో ఎక్కించడం, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వంటి సమస్యలపై ఏబీవీపీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రతినిధులు మాట్లాడుతూ స్కూల్ బస్సు ప్రమాదాలు జరిగినప్పుడు, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అంబట్ పల్లి గ్రామంలో స్కూల్ ప్రమాదంలో మూడు ఏళ్ల చిన్నారి మృతి చెందింది. దీనిపై స్పందించిన ఏబీవీపీ నాయకులు పేట సాయి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డ్రైవర్లు లేకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వేతనాలకు భయపడి స్కూల్ యాజమాన్యం తీసుకునే ఇలాంటి నిర్ణయాలతో బంగారు భవిష్యత్తు కలిగిన చిన్నారులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర అధ్యక్షతన 17వ డివిజన్‌లోని మిడ్‌సిటీ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీపీఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహా కోరారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటి, రెండు తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను కల్వకుర్తి పట్టణం లోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 1వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు నాగర్ కర్నూల్ చౌరస్తా నుంచి ప్రదర్శన ఉంటుందని, అనంతరం మార్కెట్ యార్డులు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల నిలువరించుటకు ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొని వందల మంది నాయకులు దేశం కోసం అమరులైన చరిత్ర కలిగిన పార్టీ అని, బ్రిటిష్ ప్రభుత్వంచే నిషేధానికి గురై దేశంలోని అన్ని వర్గాల ప్రజలను కూడగట్టి హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పరిచి పాలకులను ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు జిల్లా ప్రజల వ్యవసాయానికి జీవనాధారమైన మహాత్మా గాంధీ కల్వకుర్తి




ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పైన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ నుండి మహబూబ్నగర్ వరకు పాదయాత్ర చేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం, ధర్నాలు, రాస్తారోకోలు అప్పటి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలు అనేక దఫాలు ఆందోళన నిర్వహించి 1987 లో ఎంజి కే ఎల్ ఐ మొదటి పంపు ఉన్న రేగుమను గడ్డ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించి అసెంబ్లీని ముట్టడించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని చెప్పారు. మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకాన్ని సాధించడంలో ముందు వరుసలో నిలిచిన పార్టీ అన్నారు. జిల్లాలో లభ్యమవుతున్న వనరులను ఉపయోగించి కాగితం, సిమెంట్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తుందని అన్నారు. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించబోయే జిల్లా మూడవ మహాసభలను ప్రజలు పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కౌకుంట్ల కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, పులిజాల పరశురాములు, దార దాసు, శంకర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు అభినందనీయం

- పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుంది
- డిఇఓ రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ మండల పరిధి ఎండబెట్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాలల్లో వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గదిని పరిశీలించారు. రోజువారి మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి, అధికారులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల గణిత, ఇంగ్లీష్ సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ను డిఇఓ రమేష్ కుమార్



పరిశీలించి, పండిస్తున్న ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయల మొక్కలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయుని అభినందించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థి దశ నుంచే పర్యావరణ అవగాహన, మొక్కల పెరుగుదల, నేల ఆరోగ్యం మరియు పర్యావరణ వ్యవస్థల గురించి నేర్చుకోవడంతో పాటు ప్రకృతి పట్ల గౌరవం, బాధ్యతను పెంపొందించడానికి సహాయపడుతుందని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు విద్యార్థులు తాజా కూరగాయలతో ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకుంటారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, అందరూ మండల విద్యాధికారులకు డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు. ఆయన వెంట కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, ఇన్చార్జి ఏయంఓ కిరణ్ కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# మార్కండేయనగర్ కాలనీలో వీధిదీపాల వైరింగ్ పనులను చేయించి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని మైలార్దేవ్పల్లి డివిజన్ మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్ అన్నారు. కాలనీలో వీధిదీపాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయన పరిష్కరించారు. ఈ మేరకు నూతన వీధిదీపాల వైరింగ్ పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ మార్కండేయనగర్ కాలనీలో గత 15 రోజులుగా వెలగని వీధిదీపాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాత్రైతే చాలు కాలనీ పూర్తిగా అంధకారం అలముకుంటుందన్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వెలగని వీధిదీపాలకు మరమ్మత్తులు చేయాలని కొత్త వైరింగ్ పనులను చేపట్టాలని కోరామన్నారు. ఈ మేరకు అధికారులు పనులను ప్రారంభించారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు , దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని. బోనం అంటే భోజనం అని ఇందులో రోగ నిరోధ శక్తిని పెంచే పాలు, పెరుగు ,బెల్లం, పసుపు , ఉపయోగించి బోనం తయారుచేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# పారిశుద్ధ్య నిర్వహణ పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పురపాలిక పారిశుధ్య నిర్వహణ పట్ల మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో పుర సిబ్బందితో మంగళవారం ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణమును పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాలువలను డిసిల్టేషన్ చేయించాలని, మెయిన్ రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరస్తు పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని చెప్పారు. వర్షాకాలం సందర్భంగా పట్టణంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా నీటి నిల్వ ఉంటే అక్కడ దోమల లార్వా పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని, మంచినీటి సరఫరా పైపు లైన్లు రిపేర్లు వెంటనే చేయించాలని చెప్పారు. అదేవిధంగా పట్టణ పరిధిలో వీధి దీపాల నిర్వహణపై తగు సూచనలు చేశారు. ఎక్కడైనా విధి దీపాలు వెలగకపోతే వెంటనే మరమ్మత్తులు చేయించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు చెప్పారు..అదేవిధంగా పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారుల వివరాలు జియో టాకింగ్ చేయాలని వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గండిపేట మండల ఎంఈవో విజయ్‌కుమార్ పదవీ విరమణ

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట మండల ఎంఈవో విజయ్‌కుమార్ మంగళవారం పదవీ విరమణ చేశారు. నార్సింగి కేవీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయనను అభినందించారు. రాష్ట్ర ఉత్తమ స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ గ్రహిత విజయ్‌కుమార్‌తో పాటు ఆయన సతీమణిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అంటే బదిలీలు పదవి విరమణ సాధారణమైనవని అయితే బాగా పని చేస్తున్న ఆఫీసర్లు అలా గుర్తుండిపోతారన్నారు. నార్సింగి జెడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్‌ను బాగా అభివృద్ధి చేసిన విజయ్‌కుమార్ అందరికీ గుర్తుండిపోఏ వ్యక్తి పాఠశాలను చాలా అభివృద్ధి చేశారన్నారు. మంచి లైబ్రరీ తరగతి గదులు విద్యార్థులకు మంచి ఐఐటీ సీట్లు రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఇలాంటి అధికారి పదవి విరమణ పొందడం కొంత బాధాకరమమైనప్పటికి జీవితంలో తప్పదు ఆయన భవిష్యత్తు కూడా విద్యార్థుల సేవలు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గండిపేట్ మండల్ అధ్యక్షులు అశోక్ యాదవ్, నరసింహ, మైలారం శ్రీనివాస్, వినోద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ప్రణామ్ పుడమికి పునరుజ్జీవనం ఇచ్చేనా?






**అనంతపూర్, జూలై 29(క్రైమ్ మిర్రర్):** వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది ,మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే ౨ ప్రధానమంత్రి ప్రణామ్ పథకం.

**ఆరంభం మరియు లక్ష్యాలు:**

2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని పూర్తి రూపం ౨ ప్రమోషన్ ఆఫ్ ఆల్టర్నేట్ న్యూట్రియెంట్స్ ఫర్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ . ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది:

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం.
సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్నిప్రోత్సహించడం.
నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం.

గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు,దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరువుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

**బహుమతి విధానమే ప్రత్యేకత:**

ఈ పథకంలో ముఖ్యమైన అంశం ౨ ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి.

**ఇప్పటి వరకు పురోగతి ఎలా ఉంది?**

2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రణామ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500/టన్నుకు ప్రోత్సాహకం 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు.

**పథకం అమలులో సవాళ్లు?**

ప్రనామ్ పథకం లక్ష్యాలు మంచి ఉద్దేశంతో రూపుదిద్దుకున్నవే. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి: అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

**ఈ పథకం విజయవంతం కావాలంటే:**

రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి,రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి.

**రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజెక్టులు ఏర్పడాలి.**

ఐ ఫ్ ఎం స్, ఈ - ఫ్ ఎం స్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి.

రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూనివర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి ఈ పథకం సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుంది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది ,భూమి షా భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది. మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ**

**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ సూచించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సహకారంతో లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో డ్రైనేజీ నాలా నిర్మాణ పనులను శాంక్షన్ కావడం జరిగిందన్నారు. వారి ఆదేశఋూల మేరకు పనులను పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశామన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ప్రేమ్‌గౌడ్, ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్, ఖలీల్ బాయ్, రఘుపతి, వీరేష్, శివ, యంజాల శేఖర్ నేత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి శివ పంచాయతన ఆలయంలో పునరుద్ధరణ పనులు చెట్ల కొమ్మల తొలగింపు: ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపనకు సన్నాహాలు

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, ఆదర్శ కాలనీ స్థానికంగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం (పంచాయతన ఆలయం) ప్రాంగణంలో మంగళవారం కీలకమైన పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో, ముఖ్యంగా ధ్వజస్తంభం సమీపంలో పెరిగిపోయిన చెట్ల కొమ్మలను జీహెచ్ఎంసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన తొలగించారు. విటి వల్ల సూర్య కిరణాలు శివాలయం గర్భగుడిలో పడుతుంది. అలాగే ఈ పనులు ధ్వజస్తంభ శిఖరం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి మార్గం సుగమం చేస్తున్నాయి.



### ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన - ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

ఆలయ ధ్వజస్తంభం శిఖరాన్ని పునఃప్రతిష్ఠాపన చేయడం అనేది హిందూ ఆలయ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన ఘట్టం. ధ్వజస్తంభం అనేది దేవాలయానికి ఒక దిక్సూచి వంటిది. ఇది దేవాలయానికి వచ్చే భక్తులను ఆహ్వానిస్తూ, ఆ ప్రాంతంలో దైవిక శక్తి ప్రసరణకు కేంద్రంగా నిలుస్తుంది. పురాణాల ప్రకారం, ధ్వజస్తంభం దేవాలయ మూలవిరాట్టుతో ఒకే సరళ రేఖలో ఉంటుంది, ఇది భౌతిక ప్రపంచం నుండి ఆధ్యాత్మిక మార్గం వైపు భక్తులను నడిపిస్తుందని నమ్మకం. శిఖరం పునఃప్రతిష్ఠాపన ద్వారా ఆలయానికి మరింత పవిత్రత, శక్తి చేకూరుతాయని భక్తులు విశ్వసిస్తారు. శ్రావణ మాసంలో ప్రత్యేక కార్యక్రమం ఈ ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం పవిత్రమైన శ్రావణ మాసంలో జరగనుంది. ఈ మాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా భావిస్తారు. ఈ కాలంలో ఆలయాల్లో, ఇళ్లలో ప్రత్యేక పూజలు, వ్రతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు . శివారాధనకు, ఇతర శుభకార్యాలకు శ్రావణ మాసం ఎంతో అనువైనది. ఈ మాసంలోనే వరలక్ష్మి వ్రతం, శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పండుగలు కూడా వస్తాయి. అటువంటి పవిత్రమైన మాసంలో ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన జరగడం ఆలయానికి, భక్తులకు మరింత శుభదాయకం కానుంది.ఆలయ అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను తెలియజేస్తుంది. చెట్ల కొమ్మల తొలగింపుతో ఆలయ ప్రాంగణం మరింత విశాలంగా, పరిశుభ్రంగా మారింది. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలు కలుగుతుంది. ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన తేదీ, ఇతర కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ త్వరలో వెల్లడించనుంది. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి లక్ష్మణ్, దాస బాలరాజ్, దసపతి రాజు ఏర్వ కుమారస్వామి, అదేట్ల నరేష్, ఏంగళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసితో పాటు మెజారిటీ ఎంపిటీసీ స్థానాలను కైవసం చేసుకుంటాం



**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా%శ్రీశ్రీ% గంగిడి మనోహర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి డా%శ్రీశ్రీ% గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెంది,ప్రజలలో పూర్తిగా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఆ నెపాన్ని బీజేపీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు బిజెపి పూర్తిగా బీసీల పక్షపాతి అని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఒక బీసీని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ అని,రాష్ట్రపతిని చేసే అవకాశం వచ్చిన రెండుసార్లు ఎస్సీ, ఎస్టీలను రాష్ట్రపతిగా చేసిన పార్టీ అని కేంద్ర క్యాబినెట్లో 65% ఎస్సీ ఎస్టీ బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు,తెలంగాణ రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇద్దరంటే ఇద్దరే బీసీలను మంత్రులుగా చేసిన బీసీ ద్రోహుల పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు ఇవాళ రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలోని కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నారాయణపురం మండలంలోని అత్యధిక ఎంపిటీసీ స్థానాలను కైవసం చేసుకుని ఎంపీపీని కైవసం చేసుకుంటామని జెడ్పిటిసిని కూడా గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి రమణ గోని శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చుబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసిరాష్ట్ర మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,భాస్కర నరసింహ మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ మర్రి లక్ష్మీనరసింహ, కోడూరు బీరప్ప,జర్పుల వినోద్ కుమార్ జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి నందగిరి జగత్ కుమార్, ఆత్కూరి రాములు,సురపల్లి జవహర్, ఉప్పాగుల గిరిబాబు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,హాథిరాం నాయక్,సుర్వి లింగస్వామి గౌడ్, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,శక్తి కేంద్రాల ప్రబారీలు,ప్రముఖ్ లు బూత్ అధ్యక్ష,కార్యదర్శులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే అద్భుతమైన ఫలితాలు: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

- **వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
- **అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారంపై నిర్వహించిన "వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. కష్టమైన భౌతికశాస్త్రంలో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను భవిష్యత్తు లో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని పొష్టిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షించారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు. అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంషా పత్రాన్ని, మెడల్ ను అందచేశారు. ఇట్టి కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.



# క్రైమ్ మిర్రర్ వార్తకు స్పందన

## మోహన్‌రెడ్డినగర్‌లో పర్యటించి మురుగు సమస్యలను పరిశీలించిన జలమండలి అధికారులు

గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్, నేతాజీనగర్, మోహన్‌రెడ్డినగర్‌లలో మురుగునీటి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై జూలై 22వ తేదీన క్రైమ్ మిర్రర్ దినపత్రికలో నేతాజీనగర్‌లో దేవాలయాలు మురుగునీటిలో మునిగిపోయిన దృశ్యం అనే వార్తకు జలమండలి అధికారులు స్పందించారు. ఈ మేరకు మంగళవారం అధికారులు పర్యటించి స్థానికులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోని పర్యవేక్షించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, మోహన్‌రెడ్డినగర్‌లో కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంగారు పోచమ్మ దేవాలయం, శ్రీ అభయాంజనేయ హనుమాన్ ఆలయంలోకి మురుగు నీరు ప్రవేశించి పవిత్రతకు భంగం కలిగించింది. వర్షపు నీటితో కలిసిన మురుగునీరు ఆలయ ఆవరణ అంతా నిండిపోయింది. గతంలోనూ ఇలాంటి అనేక ఘటనలు జరిగినప్పటికి జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని క్రైమ్ మిర్రర్ పత్రికలో ప్రచురించింది.



దీనికి అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కథనానికి స్పందించిన తీరుపై స్థానికులు క్రైమ్ మిర్రర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జీఎం సాయిలక్ష్మీ, డీజీఎం వి.రేణుక, మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, సూపర్‌వైజర్ లోక్‌నాథ్, బీఆర్ఎస్ నాయకులు జంపుల భగవందాస్, రాజు, మోసిన్, దానియాబై, ఆకాష్, రాఘవేందర్ తదితరులున్నారు.

## నాగదేవతకు పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్(క్రైం మిర్రర్): నాగుల పంచమి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి మహిళలు నాగదేవత పుట్టల వద్దకు వచ్చి పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం కోసం దేవాలయాల ముందు క్యూలైన్‌లు కట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. నార్సింగిలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జి.ఉషారాణి నాగేంద్ర స్వామి గుడి వద్ద ఘనంగా పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

## పెన్షన్ దారులను ఇబ్బంది పెడితే పుట్టగతులుండవ్..!

- మూడు నెలల పెన్షన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి
- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి

క్రైమ్ మిర్రర్ కొందుర్గు:- తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజాపాలనలో ప్రజల బాధలు అన్నీ ఇన్ని కావని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఈరోజు శ్రీరంగాపూర్ గ్రామంలో వృద్ధులు, వితంతువులతో కలిసి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పెన్షన్లను చేయూతగా మార్చి వృద్ధులు, వితంతువులకు 2000 రూపాయలుగా ఉన్న పెన్షన్ ?4000 చేస్తామని, వికలాంగులకు ఇస్తున్న 4000 రూపాయలు 6000 రూపాయలు చేస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని అటకెక్కించిందని అన్నారు. అది పోగా నెల నెల ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులు మూడు నెలలుగా ఇవ్వకుండా పెన్షన్ డబ్బులపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. అర్హులకు కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, ఉన్న పెన్షన్ దారులకు డబ్బులు సకాలంలో ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షన్ దారుల ఉసురు ఊరికే పోదని అన్నారు. పెన్షన్ దారులు అనుకుంటే ఏ ప్రభుత్వమైనా దిగిపోక తప్పదని అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి అసరా పెన్షన్ దారుల తడాఖా చూపించాలని వారితో అన్నారు. ఏపీలో తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు వస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని, డబుల్ ఇంజన్ సర్కారే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి స్థానిక చట్టసభలకు పంపాలని పెన్షన్ దారులను అభ్యర్థించారు.



## రక్త గ్రహీతలూ.. తస్మాత్ జాగ్రత్త!



కరీంనగర్, జూలై 29(క్రైమ్ మిర్రర్): అత్యవసర సమయంలో రక్తం అవసరమయ్యే వారికి నా ద్వారా ఉచితంగా రక్త దానం చేస్తున్నట్లు కరీంనగర్ సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ తెలిపారు అనారోగ్యం తో అత్యవసరంగా రక్తం కావలిసిన వారు తమను సంప్రదిస్తే దాతలను పంపిస్తామన్నారు. ఇటీవల కాలం లో రక్త దానం చేస్తామంటూ కొందరు వ్యక్తులు హైదరాబాద్ లో మోసలకు పాల్పడుతున్నారి, అలాంటి వారి పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు రక్త దానం చేసేందుకు వస్తామని ప్రయాణ ఖర్చులకు ఫోన్పే, ఇతర మాధ్యమాల ద్వారా నగదు అడిగి, నగదు పంపించాక ఫోన్లు స్విచాఫ్ చేస్తున్న సంఘటనల వల్ల రోగులు మరింత ఇబ్బందులు పడుతున్నారని కుమార్ తెలిపారు. నా ద్వారా సేవాకా ర్యక్రమాలు చేసేందుకు నా రక్త దాతలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అన్నారు కరీంనగర్ శాశ్వత రక్తదాత కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయాలనుకునేవారు. చేసే వారు వారి వివరాలను 9959506997 నెంబర్ కి పంపించాలన్నారు.

## కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జూలై 29 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి గ్రామస్తుడు కుమార్ యాదవ్ మరణ వార్త తెలుసుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు వస్తే ధైర్యంగాఎదుర్కోవాలి కానీ ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల మనల్ని నమ్ముకున్న తల్లిదండ్రులను, భార్య బిడ్డలకు అన్యాయం అవుతారని దయచేసి ఇటువంటి చర్యలకు యువత పాల్పడద్దని సూచించారు.

## లిఫ్ట్ ప్రమాదానికి గురైన 9 మంది మహిళలను పరామర్శించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, జూలై 29 (క్రైమ్ మిర్రర్) : బీరంగుడాలోని దుస్తుల దుకాణంలో ట్యాగులు తొలగించే పనికి వెళ్లి వస్త్ర దుకాణంలో లిఫ్ట్ ప్రమాదానికి గురై మెరిడియాన్ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు సంబంధించిన తొమ్మిది మంది మహిళలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంటిటింకి వెళ్లి బాధితులను పరామర్శించి, వారికి నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైన వారందరూ త్వరగా కోలుకోవాలని అన్నారు. ప్రమాదానికి గురైన వారంతా పేద కుటుంబాలకు చెందిన వారని, వారికి అన్ని విధాలా సాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, వాలి నాగేశ్వరరావు, ఫజల్, గౌస్, జ్యోతిలింగంపల్లి కాన్సెన్సీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, రమాదేవి, పుట్టం దేవి, బి సుజాత, సుజాత, నిక్కత్ ఫాతిమా, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.





## జహీరాబాద్ పార్లమెంట్ నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్ ల జాబితాలను మీనాక్షి నటరాజనుకు అందజేసిన బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 29 (క్రైమ్ మిర్రర్) :** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ మండల జిల్లా స్థాయి కమిటీలో ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ బండి రమేష్ సిద్ధం చేశారు. మంగళవారం గాంధీభవన్ లో ఎసిసి పరిశీలకురాలు రాష్ట్ర ఇంచార్జ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ల సమక్షంలో జరిగిన సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కూల్చిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని పునర్ నిర్మించడమే లక్ష్యం

**జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జులై 29 (క్రైమ్ మిర్రర్) :** బంజార హిల్స్ రోడ్ నెంబర్-12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లతో కలిసి మంగళవారంం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 30-40 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై



పూర్తి నమ్మకం ఉందని న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్, ఎన్. నాగేంద్ర, గడ్డం వీర, పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

**కూకట్ పల్లి, జులై 29 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేస్ 1 కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, హార్టికల్చర్ విభాగం, స్ట్రీట్ లైట్ అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అన్ని విభాగాలతో కలసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం



కలిపిస్తామని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ ఎఫ్ ఐ వెంకట రమణ, స్ట్రీట్ లైట్ సుధాకర్, నరేష్, హార్టికల్చర్ దాసు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం

**అధికారుల పై అసహనం వ్యక్తం చేసిన ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జులై 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో నిధులు కేటాయించిన పనులలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి మెట్రో పార్క్ వద్ద ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ ఎన్ డి పి, జిహెచ్ఎంసి అధికారులతో నియోజకవర్గంలోని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించామని, కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, కేపిహెచ్బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కేపిహెచ్బి డివిజన్లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని, కెపిహెచ్బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుంది,1800 హాస్టల్స్ ఉన్నాయి. ఎలాంటి పర్మిషన్ లేవు, టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారు. కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తున్నారు వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టండి, అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదు. కార్పొరేటర్ల కు గౌరవం లేదు. కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో లో అన్యాయం జరింగింది. పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు. బాలానగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే ఈరోజు నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని..అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్ ఎన్ డి పి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

